

మద్దిలేటిస్వామి సన్నిధిలో న్యాయాధికారి

బేతంచెర్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురంలో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి, మహాలక్ష్మి అమ్మవార్లను కర్నూలు జిల్లా అదనపు న్యాయాధికారి కమలాదేవి దంపతులు శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్లకు పూజలు చేయించారు. వేద పండితులు ఆశీర్వదించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. శాలువా కప్పి సన్మానించి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందజేశారు.



అన్నదాతల్లో ఆనందోత్సాహం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద రైతన్న ఖాతాల్లో నగదు జమ చేశారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద తొలి విడత కింద రూ.7 వేలు జమ చేశారు. కష్టకాలంలో నగదు జమ చేయడంతో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచినట్లైంది. జిల్లాలో పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ... పీఎం కిసాన్ కలిపి మొత్తంగా ఆయా రైతుల బ్యాంకు ఖాతాలకు శనివారం జమ అయ్యాయి. దీంతో రైతుల్లో ఆనందం వెల్లువిరిసింది. గతంలో ఎన్నో అవస్థల నడుమ పంటలు వేసేవారు. అప్పులు చేసి మరీ ఎరువులు కొనేవారు. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం రూ.7వేలు జమ చేయడంతో పేద రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడి నట్లైంది. జిల్లా వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ..కింద 2,06,052 మందికి.. పీఎం కిసాన్ కింద 1,87,733 మందికి కలిపి రూ.140.57 కోట్లు నగదు జమ చేశారు. వివిధ ప్రాంతాల్లో కలెక్టర్ రాజకుమారి, మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు సైతం ఎక్కడిక్కడ ఈ పథకాలను ప్రారంభించారు.

- రైతన్నల ఖాతాల్లో రూ.140.57 కోట్లు జమ
- కష్టకాలంలో అండగా కూటమి ప్రభుత్వం
- జిల్లా వ్యాప్తంగా రైతుల సందడి
- రైతుల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ' నిధులు

నంద్యాల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, కలెక్టర్ రాజకుమారి నంద్యాల మండలంలోని కానాల గ్రామంలోని బుగ్గకామేశ్వరం దేవాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ పథకం 2025-26 ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. బనగానపల్లెలో ఎస్ఆర్బీసీ ప్రాజెక్టు చైర్మన్ కాట్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వ్యవసాయాధికారులు కలిసి రైతులకు చెక్కును అందజేశారు. డోన్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, ఆర్డీవో నరసింహులు హాజరై రైతులకు అన్నదాత సుఖీభవ చెక్కును అందజేశారు. శిరివెళ్లలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆర్డీవో చల్లా విశ్వనాథ్ హాజరై రైతులకు చెక్కును అందజేశారు. నందికొట్కూరులోని మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. పాణ్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఏడీఏ ఆంజనేయులు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గీతాలు హాజరై రైతులకు చెక్కులను అందజేశారు. గోస్పాడులో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ హాజరై రైతులకు చెక్కులను అందజేశారు. ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు పాల్గొని రైతులకు చెక్కులను అందజేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి, కలెక్టర్

చాలా ఆనందంగా ఉంది



నాకు ఆరు ఎకరాలు భూమి ఉంది. నాకు అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ కింద రూ.7 వేలు నగదు జమ కావడంతో ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎం చంద్రబాబునాయుడు రైతులకు అండగా ఉండి ఆర్థిక ఇబ్బందులున్నా కూడా అందజేయడం ఆనందంగా ఉంది. పేద రైతులకు ఎంతోగానే ఉపయోగపడుతుంది. రైతుల్లో సంతోషంగా ఏర్పడినట్లైంది.

● సురేష్, రైతు, కానాల

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. కానాల బుగ్గరామేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో శనివారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుని పంటలను సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిధులు కలిపి మొదటి విడతగా రూ.7వేలు ఇస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నిర్మించిన తెలుగుగంగ ప్రాజెక్ట్ వల్ల బీడు భూములు సైతం సాగు భూములై కోట్లాది రూపాయలు పలుకుతున్నాయన్నారు. తెలుగుగంగ వల్ల జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలను రైతులు సాగుచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రాజెక్ట్ నిర్మించకుంటే రాయలసీమ ఎడారిలా మారేదన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రైతులు అనవసర నీటి వాడకాన్ని తగ్గించాలన్నారు. అధిక నీటిని వాడడం వల్ల భూమి సారవంతం తగ్గిపోయి దిగుబడి తగ్గుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 50 వేల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం కొనసాగుతుందని, లక్ష ఎకరాలు లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సమయం, మందుల ఆదా కోసం డ్రోన్‌ల ద్వారా పిచికారి చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే 40 డ్రోన్‌లను అందుబాటులో ఉంచామని, ఇంకా పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ హరిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ మేనేజర్ హరినాథరెడ్డి, డీపీఎం శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మెగా చెక్కును విడుదల చేస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

రైతులకు అండగా ప్రభుత్వం



కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంది. ఎన్నికల హామీ మేరకు అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ నగదును రైతులకు జమ చేశాం. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అనేక పథకాల రూపంలో సబ్సిడీలు ఇస్తున్నాం. సూపర్-6 హామీలను సీఎం ఒక్కొక్కటిగా అమలు చేసి రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వ అండగా ఎప్పటికి ఉంటుంది.

● ఎన్ఎండీ ఫరూక్, మంత్రి

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పెట్టుబడి సాయాన్ని విడతల వారిగా రైతులకు అందిస్తాం. పీఎం కిసాన్.. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన రైతులకు రూ.140.57 కోట్లు మొదట విడత కింద జమ చేస్తున్నాం. రైతులందరూ ఈ సాయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి.

● రాజకుమారి, కలెక్టర్

సాగుభూములకు పరిహారమివ్వాలి

- సోలార్ కంచె నిర్మాణ పనులను అడ్డుకున్న చెంచులు
- ఇతరుల పేరున ఆన్‌లైన్ చేసి కాజేసినట్లు ఆరోపణలు



చెంచులు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూములు

పాణ్యం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా భూములను సాగుచేసి జీవనం సాగిస్తున్నామని, వాటికి నష్ట పరిహారమివ్వాలని చెంచులు డిమాండ్ చేశారు. మండలంలోని పిన్నాపురం పరిధిలో చెంచుల భూముల్లో గ్రీన్‌కో సంస్థ చేపట్టిన సోలార్ కంచె నిర్మాణ పనులను శనివారం చెంచులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిన్నాపురం పరిధిలోని 283/1లో జయంపు హనుమంతు పేరున 4.32 ఎకరాలు, 284/1 సర్వే నెంబరులో 5.20ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదైనట్లు పేర్కొన్నారు. హనుమంతు మృతిచెందడంతో ఈభూములను మూడేళ్ల క్రితం అక్రమంగా ఇతరుల పేరున ఆన్‌లైన్ చేసి కాజేయాలనుకున్నట్లు చెంచులు ఆరోపిస్తున్నారు. ఈభూములపై హనుమంతు వారసులు కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. 283/2 సర్వే నెంబరులో 1.22 ఎకరాలు, 284/2 సర్వే నెంబరులోని ఏడబ్ల్యుల్యాండులో 20 ఏళ్లగా జయంపు మద్దయ్య, నిమ్మల ఉశేని, ఇండ్ల మద్దమ్మ సాగు చేసుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. సోలార్ కంపెనీ నిర్వాహకులు పోలీసులచే ఖాళీ చేయించడానికి ప్రయత్నించినట్లు చెంచులు ఆరోపించారు. చెంచులు తమ భూములకు పరిహారమివ్వాలని కోరడంతో పాటు కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని పోలీసులను నిలదీయడంతో సోలార్ నిర్వాహకులు వెనక్కి తగ్గినట్లు పేర్కొన్నారు. సోలార్ పనులు నిలిపివేసి పంట భూముల వద్దే జీవనం సాగిస్తున్నట్లు చెంచులు పేర్కొన్నారు.



పంట భూముల వద్దే నివవాసముంటున్న చెంచులు

భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయం



20 ఏళ్లుగా పిన్నాపురం భూముల్లో సాగు చేసుకుంటున్నాం. సోలార్ పనుల కోసం తమ పంట భూములు స్వాధీనం చేసుకోవడం అన్యాయం. ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటున్న మాకు ఈభూములే జీవనాధారం. భూములకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

● రామక్క, చెంచుకాలనీ, పాణ్యం

పూర్వీకులు ఇక్కడే నివాసముండేవారు



పిన్నాపురం పక్కన దొడ్డిపాడు గ్రామం ఉండేది. ఈగ్రామంలో తమ పూర్వీకులు నివాసముండేవారు. ప్రస్తుతం మేము వారి వారసులుగా భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నష్టపరిహారమిచ్చి భూములు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని, గ్రీన్ కోసంస్థను కోరుతున్నాం.

● ముత్యాలమ్మ, చెంచుకాలనీ, పాణ్యం

12వ పీఆర్సీ కమిటీని నియమించాలి: ఫ్యాప్టో



ధర్నా చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

నంద్యాల ఎడ్యుకేషన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): 12వ పీఆర్సీ కమిటీని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు హృదయరాజు, నంద్యాల జిల్లా చైర్మన్ శివయ్య డిమాండ్ చేశారు. నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ పీ4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయకూడదన్నారు. నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో అసంబద్ధతను తొలగించాలన్నారు. ఇలా 17 డిమాండ్లతో ధర్నా నిర్వహించి అనంతరం డీఆర్వో రామునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు దస్తగిరి బాషా, మౌలాలి, ఆజాంబేగ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్ ఆదినారాయణ

నంద్యాల టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్ ఆదినారాయణ సూచించారు. పట్టణంలోని పురపాలక కార్యాలయ పరిధిలో ఇటీవల మెప్మా నూతన కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి మోసాలు జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణ స్థాయిలో సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి పీడీ కిరణ్‌కుమార్, ఏవో సత్యనారాయణ, ఏవో ఆసిఫ్ బాషా, సిటీ మిషన్ మేనేజర్ శోభ, మెప్మా సిబ్బంది, టీఎల్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్ ఆదినారాయణ

నేటి తరం నటులకు ఆదర్శం బళ్లారి రాఘువ

డీఆర్వో రామునాయక్



నివాళి అర్పిస్తున్న జిల్లా అధికారులు

నంద్యాల కల్చరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కళామతల్లి ముద్దుబిడ్డగా నేటితరం నటులకు ఆదర్శప్రాయంగా బళ్లారి రాఘవాచార్య నిలిచారని డీఆర్వో రామునాయక్ అన్నారు. నంద్యాల కలెక్టరేట్‌లో శనివారం బళ్లారి రాఘవాచార్య జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డీఆర్వో మాట్లాడుతూ రంగస్థల నాటకానికి బళ్లారి రాఘవాచార్య విశేష సేవలు అందించారన్నారు. నాటక రంగంలో వైవిధ్యమైన పాత్రలు ధరించి పరిణితి చెందిన కళాకారుడిగా గుర్తింపు పొందారన్నారు. నాటక ప్రదర్శనలో భాగంగా ఇంగ్లాండ్‌లో పర్యటించిన రాఘవాచార్య నాటక ప్రదర్శనలు చూసి బెర్నాడ్ షా మెచ్చుకున్నారన్నారు. కలెక్టరేట్‌లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో నిందితులకు కౌన్సెలింగ్

ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పోక్సో కేసుల్లో నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. శనివారం నంద్యాల కేంద్రంతో పాటు అన్ని సబ్ డివిజన్ కేంద్రాల్లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు వారు ఎప్పుడు పిలిచిన అందుబాటులో ఉండే విధంగా శక్తి టీం పని చేస్తుందని తెలిపారు. పోక్సో కేసుల్లో నిందితులుగా ఉండి ఏదైనా చిన్న ఫిర్యాదు వచ్చిన వారిపై రౌడీ షీట్ చేస్తామని హెచ్చరించారు. మహిళలను గౌరవిస్తూ మంచి పౌరులుగా ఉండాలని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లారీలో మంటలు



లారీ నుంచి ఎగసిపడుతున్న మంటలు

డోన్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): డోన్ మండలం ఉంగరానిగుండ్ల గ్రామ సమీపంలో 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఓ లారీ క్యాబిన్‌లో మంటలు చెలరేగాయి. న్యాయవాదికి చెందిన లారీ బెంగళూరు నుంచి ఓ కంపెనీకి చెందిన నూతన మోటారు బైక్‌ల లోడుతో ముంబైకి వెళ్తోంది. ఉంగరానిగుండ్ల గ్రామ సమీపంలో క్యాబిన్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా పొగలు వ్యాపించడంతో లారీ డ్రైవర్ అప్రమత్త మయ్యారు. క్యాబిన్‌లో మంటలు చెలరేగడంతో డోన్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేశారు. లారీ క్యాబిన్ మంటల్లో కాలిపోయింది. వాహనంలోని 43 బైకుల్లో ఆరు దెబ్బతిన్నాయి. రూ.10లక్షల దాకా ఆస్తి నష్టం సంభవించింది.

వైసీపీ సర్పంచ్ తిట్ల పురాణం

● ఏడ్చుకుంటూ బయటకెళ్లిన మహిళా ఉద్యోగి

గోస్పాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రజాప్రతినిధుల ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. ఓ గ్రామ సర్పంచ్ మహిళా ఉద్యోగినితో అసభ్యకరంగా మాట్లాడాడు. దీంతో ఆ ఉద్యోగిని ఏడ్చుకుంటూ కార్యాలయం నుంచి బయటికెళ్లిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని జూలేపల్లి సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా వైష్ణవి పనిచేస్తుంది. ఆ గ్రామ సర్పంచ్(వైసీపీ) పుల్లయ్య యాదవ్ శనివారం అసభ్యకరంగా మాట్లాడుతూ కార్యాలయంలో దూషణలకు దిగాడు. కొంతకాలంగా యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నేరుగా రైతుసేవా కేంద్రాల ద్వారా ఆధార్, పొలం పాస్‌పుస్తకం ఆధారంగా యూరియా పంపిణీ చేస్తోంది. జూలేపల్లె రైతు సేవాకేంద్రానికి 266బస్తాలు రాగా వీఏఏ వైష్ణవి రైతుల నుంచి ఆధార్, పొలం పాస్‌పుస్తకాలు తీసుకొని ఎకరాకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేస్తున్నారు. సర్పంచ్ పుల్లయ్య యాదవ్ శనివారం ఆమెకు ఫోన్‌చేసి 50బస్తాల యూరియా కావాలని అడిగాడు. అలా ఇవ్వడం కుదరదు ఆధార్, పొలం పాస్‌పుస్తకం ఆధారంగానే ఇస్తామని చెప్పి తన పనిలో నిమగ్నమయ్యారు. కోపోద్రిక్తుడైన సర్పంచ్ సచివాలయంలోకి వచ్చి వైష్ణవిని అసభ్యకరంగా తిడుతూ.. ఫోన్‌చేస్తే ఎత్తవు.. అడిగినంత యూరియా ఇవ్వవు అంటూ తిట్ల పురాణం మొదలుపెట్టాడు. దీంతో వైష్ణవి సచివాలయం నుంచి ఏడ్చుకుంటూ బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఆమె మండల వ్యవసాయ అధికారి స్వప్నికకు జరిగిన విషయాన్ని తెలియజేశారు. తనపై దూషణలకు దిగిన సర్పంచ్ పుల్లయ్య యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.

జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం

విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వైష్ణవిని సర్పంచ్ పుల్లయ్య యాదవ్ అసభ్యకరంగా మాట్లాడిన విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. భవిష్యత్‌లో మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరతాం.

- స్వప్నిక, మండల వ్యవసాయాధికారి

తుంగభద్ర తీరం సాహిత్యం

పల్లెసీమల మట్టిని పరిమళింపజేసేవే 'హరికిషన్ కథలు'



కర్నూలు కల్చరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 'ఎవరో వచ్చి మన చరిత్రను రాయరు. మన చరిత్రను మనమే రాయాలి. లేదంటే గాయపడ్డవారు రాయకపోతే వేటాడే వారు రాసిందే చరిత్ర అవుతుంది' అంటారు ప్రముఖ రచయిత, కర్నూలుకు చెందిన డాక్టర్ ఎం.హరికిషన్. అందుకే బాధితులే చరిత్ర లిఖించాలి అన్నట్లుగా మన భాష, సాంస్కృతిక వైవిధ్యం, ఆచార వ్యవహారాలు మనమే అక్షరబద్ధం చేయాలనే నిబద్ధత కలిగిన కథకుడు హరికిషన్. ఆయన కలం నుంచి జాలువారిన కథలే 'హరికిషన్ కథలు' పేరుతో కథా సంపుటి ఆయన వెలువరించారు. రాయలసీమ పల్లెల్లోని మట్టి పరిమళాన్ని పాఠకులకు చూపిస్తారు. జై తెలంగాణా ఉద్యమాన్ని న్యాయమైనదిగా చెబుతూనే, అత్యంత వివక్షతకు, నిరాదరణకు గురైన రాయలసీమ వాసులు సారించాల్సిన ముందుచూపుతో సామాజిక విశ్లేషకుడిగా ఈ కథలను చదివిన ప్రతి పాఠకులు అర్థం చేసుకుంటారు. పాత్రల పట్ల సానుభూతి, సహనభూతిని ప్రకటిస్తూనే చైతన్యాన్ని అందిస్తాడు రచయిత ఈ కథల్లో. అక్కడితో ఆయన ఆగిపోలేదు, పితృస్వామిక వ్యవస్థలో స్త్రీలను రాజకీయ పావులుగా వాడుకుంటూనే వారిని పేరుకు పదవుల్లో నిలబెడుతూ ఎటువంటి రాజకీయ అధికారాన్ని అందించక పోవడాన్ని 'పొద్దుపోని పంచాయితీ' కథలో రాజమ్మ పాత్రద్వారా చక్కగా వివరిస్తారు. అలాగే మెర్సీ కథ, జాస్మిన్ బసివిరాలు, బరితెగించింది, నిశ్శబ్ద ఆర్తనాదాలు, దేవుడా నా బిడ్డ సల్లంగుండాల వంటివి పితృస్వామిక వ్యవస్థలో స్త్రీల స్థితిగతులను తెలిపే కథలే కాదు వారిపట్ల సమాజంలో ఎందుకు చిన్నచూపు, చులకన భావం ఉందో, వివక్షత లేని సమాజాన్ని కోరుకున్న వ్యక్తిగా ఇందులోని పాత్రల ద్వారా చెప్పించారు. సాహిత్యమంటే మార్పును దృశ్యమానం చేయడమే అన్న భావనతో కథకుడిగా హరికిషన్ ముందున్నారని పాఠకులు అభిప్రాయపడతారు. ఈ పుస్తకానికి ముందుమాట ప్రొఫెసర్ శ్రీదేవి రాయగా, ఈ పుస్తకాన్ని డాక్టర్ హరికిషన్ తన సతీమణి డాక్టర్ చంద్రమౌళిని, కుమార్తె లాస్య, కుమారుడు సుహాస్‌లకు అంకితం ఇచ్చారు. దీప్తి ప్రచురణలు ఈ పుస్తకాన్ని పబ్లిష్ చేశారు. ఇది అన్ని ప్రముఖ పుస్తక విక్రయశాల్లో లభిస్తుంది.



- ఎన్. నాగమణి, ఉపాధ్యాయురాలు, ఎమ్మిగనూరు.

ఉషా పోటీల్లో కేవీఆర్ విద్యార్థినులకు పతకాలు

కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): డీఎస్ఏ అవుట్‌డోర్ స్టేడియంలో ఈనెల 1న జరిగిన జిల్లా స్థాయి ఖేలో ఇండియా ఉషా పోటీల్లో కేవీఆర్ కళాశాల విద్యార్థినులు 26 పతకాలు సాధించారు. శనివారం కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరెడ్డి మాట్లాడారు. మహిళలు చదువుతో పాటు ఉషా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకుంటే ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు పావని, ఇన్‌చార్జి పీడీ ఆర్తి చక్ర, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సు

కర్నూలు అర్బన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాయలసీమ వర్సిటీ రిజిస్ట్రార్ బోయ విజయ్‌కుమార్ నాయుడు తెలిపారు. ఇంటర్‌లో ఏగ్రూప్ అయినా (సీఈసీ, ఎంఈసీ, ఎంపీసీ, హెచ్ఈసీ, బైపీసీ)తదితర గ్రూప్‌ల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కోర్సులో చేరిన అర్హులైన విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సదుపాయాలు వర్తిస్తాయని, క్యాంపస్‌లో ప్రత్యేక హాస్టల్ వసతి కూడా ఉందని తెలిపారు. దరఖాస్తుతో పాటు కోర్సుకు సంబంధించిన ఫీజులు, ఇతర వివరాల కోసం వాణిజ్య శాఖ కోఆర్డినేటర్ డాక్టర్ మోజస్‌ను(8019959859)కు సంప్రదించాలని సూచించారు. అర్హులైన విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

కళ

ఆయన నటన.. సార్వజనికం

- విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు
- సాంఘిక, పౌరాణిక నాటకాల్లో రాణింపు
- సామాజిక, ధార్మిక రంగాల్లోనూ సేవలు కొనసాగిస్తున్న క్రిష్టఫర్



ధృతరాష్ట్రుని పాత్రలో క్రిష్టఫర్

'కళ సమాజ హితానికి ఉపయోగపడాలి. కళాకారులు సామాజిక చైతన్యానికి దివిటీలా నిలవాలి. అప్పుడే ఆ కళకు, ఆ కళాకారుడికి సార్థకత ఏర్పడుతుంది' అంటారు ఆయన. అందుకే ఆయన నటనను సార్వజనీకంగా భావించి ముందుకు పోయారు. తన కళాజీవితంలోనే షష్టిపూర్తి పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం 82 ఏళ్ల ప్రాయంలోనూ సాంఘిక, పౌరాణిక, ఆధ్యాత్మిక నాటకాల్లో రాణిస్తున్నారు. సామాజిక, ధార్మిక రంగాల్లోనూ తనదైన సేవలు కొనసాగిస్తున్నారు. ఆయనే కర్నూలుకు చెందిన సీనియర్ రంగస్థల నటుడు, కందుకూరి పురస్కార గ్రహీత నలుగోట్ల దేవవర క్రిష్టఫర్. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చేసినా, ప్రవృత్తి రీత్యా నాటక రంగ కళాకారుడిగా తనదైన సేవలు కళామతల్లికి అందిస్తున్నారు. కందనవోలు నాటక రంగ కీర్తిప్రతిష్ఠలను నేల నాలుగు చెరగులా చాటి చెబుతున్నారు.

● కర్నూలు కల్చరల్ (ఆంధ్రజ్యోతి)

కర్నూలు నగరానికి సమీపంలోని గార్గేయపురం గ్రామానికి చెందిన నలుగోట్ల అబ్రహాం, రత్నమ్మ దంపతులకు ఐదుగురి సంతానంలో ఒకరిగా 1943 అక్టోబరు 19న ఎన్.డి. క్రిష్టఫర్ జన్మించారు. తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో అక్షరాలు నేర్పించే తొలి గురువు ఆయనే అయ్యారు. కోల్స్ హైస్కూల్‌లో చేరి అక్కడ ఎస్ఎస్ఎల్‌సీ 1961-62 విద్యాసంవత్సరంలో పూర్తి చేశారు. ప్రకాశం జిల్లా బేస్తవారిపేటలో సెకండరీ గ్రేడింగ్ ట్రైనింగ్ 1993-65లో పూర్తి చేశారు. 1965 జూలై 9న ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం లభించింది. కోసిగి, నందికొట్కూరు తదితర మండలాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. విద్యాశాఖలోని డిపెఫ్ కార్యాలయంలో పనిచేస్తూ పదవీ విరమణ చేశారు.

లఘు చిత్రాలు, టీవీ కార్యక్రమాల్లో...



1990లో నాటి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాస్యత కార్యక్రమంలో ఎన్.డి. క్రిష్టఫర్ చురుకుగా పాల్గొన్నారు. వివిధ లఘు చిత్రాల ద్వారా అక్షరాస్యతపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. 1993లో పొదుపు లక్ష్మి కార్యక్రమాల్లోనూ టీవీ కార్యక్రమాల ద్వారా ప్రసారం కల్పించారు. ఒక టీవీ ఛానల్‌లో నిర్విరామంగా వచ్చిన నేరాలు-ఘోరాలు అనేక ఎపిసోడ్లలో కర్నూలు జిల్లా నుంచి వివిధ పాత్రల్లో ఆయన నటించారు.

అవార్డులు, రివార్డులు ఎన్నో...

ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన ఎన్.డి.క్రిష్టఫర్‌కు కోసిగి, నందికొట్కూరు ప్రాంతాల్లో ఆగస్టు 15, జనవరి 26 జాతీయ దినోత్సవాల్లో గ్రామ, మండల స్థాయి పురస్కారాలు అందజేశారు. అలాగే సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ఆయనను ఘనంగా సత్కరించాయి. 1996లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లా స్థాయి అవార్డు లభించింది. కళాకారునిగానూ ఆయన అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయి కందుకూరి పురస్కారం ప్రదానం చేసింది. డిపెఫ్‌లో అక్షరాస్యతా కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేసిన ఆయన విద్యాశాఖ పక్షాన 1990లో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

మలుపు తిప్పిన నాటక రంగ జీవితం



పులిస్వారీ నాటకంలో.. (తెల్ల పంచె, కండువా వ్యక్తి)

1965లో ఉద్యోగంలో చేరాక నాటకాలపై క్రిష్టఫర్ ఆసక్తి పెంచుకున్నారు. అప్పటికే హైస్కూల్ విద్య అభ్యసిస్తున్న కాలంలో కోల్స్ హైస్కూల్‌లో టీవీ డేవిడ్ అనే ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో కోల్స్ చర్చి తరపున 'మంచి సమరయుడు' అనే నాటకం ప్రదర్శించారు. అలా నాటక రంగంపై ఆసక్తి ఉన్నా, చదువు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అప్పుడప్పుడు నాటకాలు ప్రదర్శిస్తూ కెరీర్‌పైనే దృష్టి పెట్టారు. ఉపాధ్యాయ ఉద్యోగం లభించాక 1966లో కరుణమ్మతో వివాహం అయింది. ఆమె కూడా ఉపాధ్యాయురాలే కావడంతో ఆమె ప్రోత్సాహంతోనూ నాటకాల్లో తిరిగి అభినివేశం చేశారు. అలా కోసిగిలో పనిచేస్తున్న కాలంలో హార్మోనిస్టు ఓంకారస్వామి సహకారంతో 'ధర్మద్రోహి' అనే నాటకానికి దర్శకత్వం వహించి ప్రదర్శించారు. ఈ నాటకం ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. 1980లో 'శ్రీకృష్ణ రాయభారం' నాటకంలో కర్ణుడిగా పాత్ర పోషించారు. 1990లో సత్యహరిశ్చంద్ర నాటకంలో సత్య హరిశ్చంద్రుని పాత్ర పోషించారు. 1998లో కర్నూలులోని లలిత కళా సమితి (ప్రస్తుత టీజీవీ కళాక్షేత్రం) సంస్థతో పరిచయం అయ్యాక దర్శకుడు పత్తి ఓబులయ్య దర్శకత్వంలో 'పులిస్వారీ' నాటకంలో ప్రధాన ప్రతినాయకుడి పాత్ర పోషించారు. ఈ నాటకం ప్రదర్శించిన ప్రతిచోటా ప్రశంసాలు అందుకుంది. రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో రూపొందించిన ఈ నాటకం 150 ప్రదర్శనలను దాటిపోయింది. శ్రీకృష్ణ రాయభారంలో ధృతరాష్ట్రుని పాత్ర, సైరా నరసింహారెడ్డి నాటకంలో ముఖ్య పాత్ర పోషించారు. సాంఘిక నాటకాల్లోనూ బావా ఎప్పుడు వచ్చితీవు, ఓటున్న ప్రజలకు కోటి దండాలు వంటివి ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయి.

నట నిఘంటువు.. బళ్లారి రాఘవ



నివాళి అర్పిస్తున్న కళాకారులు

టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు, కళారత్న పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఔత్సాహిక నటులకు దివంగత రంగస్థల నటుడు బళ్లారి రాఘవ గొప్ప నట నిఘంటువులాంటి వారని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు, కళారత్న పత్తి ఓబులయ్య కొనియాడారు. శనివారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో విశ్వ విఖ్యాత రంగస్థల నటుడు, దివంగత బళ్లారి రాఘవ జయంతిని ఘనంగా నిర్వహించారు. బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాటక రంగానికి ఆయన చేసిన సేవలను కళాకారులు కొనియాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఓబులయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లా తాడిపత్రిలో జన్మించిన బళ్లారి రాఘవ కర్నూలుకు అల్లుడు కావడం కూడా ఒక విశేషమని చెప్పారు. తెలుగు, కన్నడ, హిందీ, ఆంగ్ల భాషల్లో మేటి నటుడిగా ఖ్యాతి గాంచిన బళ్లారి రాఘవ 150 ఏళ్ల క్రితమే కోలాచలం శ్రీనివాసరావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులతో కలిసి తెలుగు నాటక రంగానికి విశేష ప్రచారం కల్పించారని గుర్తు చేశారు. పలువురు కళాకారులు మాట్లాడుతూ బళ్లారి రాఘవ జయంతిని అధికారికంగా ప్రకటించిన జిల్లా అధికారులు మొక్కుబడిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఊరుకుండి పోయారని, కళాకారులను ఎవరినీ ఆహ్వానించకపోవడం బాధాకరమని తెలిపారు. వ్యాఖ్యాత ఇనాయతుల్లా మాట్లాడుతూ కర్నూలు ప్రశస్తిని విదేశాల్లో చాటిచెప్పిన మహనీయుడు బళ్లారి రాఘవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నటులు పి.దస్తగిరి, భాస్కర్, అజీజ్, రాజారత్నం, కేవీ రమణ, శ్రీనివాసరెడ్డి, సీవీ రెడ్డి, గాండ్ల లక్ష్మన్న, శామ్యూల్, పీపీ గురుమూర్తి, మోహన్, యాగంటీశ్వరప్ప, కె.బాలవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని రాఘవ జీవిత విశేషాలను తెలియజేశారు.

స్నేహమేరా జీవితం



స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం.. ఏస్వార్థం లేకుండా సహజంగా ఏర్పడేది స్నేహబంధం. అంతరాలు, అంతస్తులు ప్రమేయం లేకుండా ఆప్యాయతల కలబోతతో కలిసి నడవగలిగే సయోధ్య స్నేహితుల సొంతం. నాకేంటి.. నాఫ్రెండ్ ఉన్నాడు.. అనే భరోసా.. ఆపద సమయంలో ఎంతో ఊరటనిస్తుంది. వాస్తవానికి మనిషికి ఆపదలు రావడం ఒక్కోసారి మంచిదనే భావించారు. ఆ తరుణంలో తనకు అండగా ఉండి ఆదుకునే వారెవరో స్పష్టమవుతోంది. స్వచ్ఛమైన స్నేహం సంకుచితత్వానికి దూరంగా, ఆత్మీయతకు దగ్గరగా నిలుపుతుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాంగ్రెస్ 1935 ఆగస్టులో వచ్చే మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించగా క్రమక్రమంగా స్నేహితుల రోజు ప్రపంచ దేశాలకు వ్యాపించి అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా మారింది. ప్రతి ఏటా ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

- స్నేహానికి సమాజంలో సముచిత స్థానం
- ఆపదలో భరోసానిచ్చేది స్నేహబంధం
- సృష్టిలో తీయనైనది స్నేహమే
- నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

రక్తదానం చేశా



రక్తదానం మహాదానం. దేవుడు ప్రాణం పోస్తే స్నేహితుడు ప్రాణం ఇస్తాడు. మిత్రబృందం సభ్యుల ఆధ్వర్యంలో రక్తదానం చేయడంతో ఎంతో తృప్తిగా ఉంది. ఇప్పటి వరకు పదిసార్లు రక్తదానం చేశా. ఆపదలో రక్తం ప్రాణాన్ని కాపాడుతుంది.

● కొమ్మలపాటి రాజారావు, టీడీపీ పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి

ఆత్మకూరు/ రుద్రవరం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జీవితంలో మనం ఏర్పర్చుకునే బంధాలన్నీ అవసరార్థమైనప్పటికీ స్నేహబంధం మాత్రం వాటికి అతీతమైంది. సృష్టి ఉన్నంత కాలం నిలిచేది ఒక్క స్నేహమే. ఆది దేవుళ్ల సృష్టి, స్థితి, లయకారకులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు స్నేహబంధంతోనే సమస్తలోకాలను శాసించారు. జగన్మాతలు సైతం స్నేహంగా ఉండబట్టే రాక్షస సంహారం గావించబడి లోకాలన్నీ శాంతించాయి. ఇలా పురాణాల కాలం నుంచే స్నేహానికి ఎంతో ప్రాధాన్యత ఉండేది. అప్పట్లోనే కాదు.. ఇప్పట్లో కూడా స్నేహానికి సమాజంలో సముచిత స్థానం వుంది. సృష్టిలో తీయనైంది స్నేహమేనని ఎందరో కవులు పేర్కొన్నారు.

ఆగస్టు మొదటి ఆదివారం

అమెరికా ప్రభుత్వం 1935 ఆగస్టు మొదటి శనివారం ఓ వ్యక్తికి మరణశిక్ష విధించింది. అతని మరణవార్త విని ఆ మరుసటిరోజే అతని స్నేహితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటనకు సంబంధించిన అమెరికా ప్రభుత్వం వీరి స్నేహానికి గుర్తుగా అప్పటినుంచి ఆగస్టు మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. మనదేశంలో కూడా ఆగస్టు మొదటి ఆదివారాన్నే స్నేహితుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. స్నేహితులు తమ స్నేహానికి గుర్తుండిపోయేలా సంబరాలు చేసుకుంటారు. ప్రత్యేకించి ప్రస్తుత ట్రెండ్‌లో ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ చేతికి కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.

రుద్రవరం ఉన్నత పాఠశాలలో..

రుద్రవరం ఉన్నత పాఠశాలలో 1993-94లో పదోతరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న మిత్రబృందం సభ్యులు సేవాగుణంతో ముందుకు సాగుతున్నారు. మిత్రుల కుటుంబాలను, పేద విద్యార్థులు, నిరుపేదలకు ఆర్థికసాయం అందిస్తూ దాతృత్వ గుణం చాటారు. తమ వంతు ఆర్థికసాయం, నిత్యావసర వస్తువులు, బ్రెడ్‌షీట్లు, నగదు సాయం ఇలా సాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. 2024 ఆగస్టు 4న స్నేహితుల దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి 40మంది స్నేహితులు రక్తదానం చేశారు. ఈరక్తదానం ప్యాకెట్లను రక్తనిధి కేంద్రం నంద్యాలకు అప్పగించారు.



రుద్రవరంలో మిత్రుడి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న మిత్రబృందం సభ్యులు (ఫైల్)

సమాజ సేవలో తృప్తి



మనిషి జీవితంలో సమాజ సేవలో ఉన్న తృప్తి ఇంకోటి ఉండదు. మిత్రుల కుటుంబాలను ఆదుకోవడం దైవమిచ్చిన వరం. తోటిమనిషికి సహాయ సహకారాలు అందించడంలో ఆనందం మరోకటి ఉండదు.

● కట్టుబడి బాషా, కొండమాయపల్లె

అన్ని దానాల్లో రక్తదానం మిన్న



అన్నిదానాల్లో రక్తదానం గొప్పది. అత్యవసర సమయాల్లో మనిషి ప్రాణాన్ని రక్తం ఇచ్చి కాపాడవచ్చు. యువతీ యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలి.

● మల్లికార్జున, ఆర్ఎంపీ వైద్యుడు, రుద్రవరం

మిత్రులను ఆదుకోవడం..



మిత్రులను ఆదుకోవడం తోటి మిత్రుడిగా ఉన్న తృప్తి మరోదానిలో ఉండదు. మిత్రుడు కష్టాల్లో ఉన్నప్పుడు చేయూతనందించడంలో ఉన్న సంతోషం మరొకటి ఉండదు, ఒకరికొకరు సహాయసహకారాలు చేసుకోవడమే స్నేహం.

● ఎ.శ్రీనివాసరెడ్డి, రుద్రవరం



నేర నివారణకు విజిబుల్ పోలీసింగ్

- ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు
- రోడ్డు భద్రత నియమాలను పాటించాలి : ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలలో భద్రతా భావం పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత నెలలో డ్రంకెన్ డ్రైవ్‌లో 928 కేసులు నమోదు కాగా, ఒక్కొక్కరిపై రూ.3వేల నుంచి 10వేల వరకు కోర్టు జరిమానాలు విధించిందన్నారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1790 నమోదు చేయగా.. ఒక్కొక్కరిపై రూ.1000లు జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.

ఆటో శుభ్రం చేస్తూ..

- కుందూనదిలో యువకుడు గల్లంతు
- ముమ్మరంగా గాలింపు చర్యలు



హుస్సేన్

బండిఆత్మకూరు, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ఆటో శుభ్రం చేస్తూ ప్రమాదవశాత్తు కుందూ నదిలో పడి ఓ యువకుడు గల్లంతు అయ్యాడు. ఈ ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వివరాలు.. బండిఆత్మకూరుకు చెందిన ముర్తుజా వలి హుస్సేన్(22) శుక్రవారం సాయంత్రం కుందూనదిలో ఆటో శుభ్రం చేస్తున్నాడు. తన చెప్పు ఒకటి నీటిలో పోతుండగా దానిని తీసుకునేందుకు కొంత నదిలోకి ముందుకు వెళ్లగా నీటిప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయాడు. అదేరోజు రాత్రి అతడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేశా మని, శనివారం ఉదయం కోవెలకుంట్ల నుంచి నది వెంట పోలీసులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు.ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో బండిఆత్మకూరు వంతెన వద్దనే నీటి ప్రవాహంలో మృతదేహం నదిలో కొట్టుకుని పోతుండగా స్థానికులు చూసి ఆ శవం గల్లంతైన యువకుడిదేనని గుర్తించి బంధువులకు, ఎస్ఐకి సమాచారం ఇచ్చారు. నది వెంట ఉన్న బండి ఆత్మకూరు, కాకనూరు వంతెనల వద్ద మృతదేహాన్ని కర్రలతో బయటకు తీసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. నంద్యాల మండలం భీమవరం వంతెన వద్ద మృతదేహం వెలికితీత కోసం సిబ్బంది, స్థానికులతో వేచి ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. గల్లంతైన ముర్తుజావలి ఇంట్లో తీవ్ర ఆందోళన అలుముకుంది.

కార్మికుడి మృతి

కొలిమిగుండ్ల, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వటాల పరిధిలో ఉన్న రామ్‌కో సిమెంట్ పరిశ్రమలో పనిచేసే ఓ కార్మికుడు మృతి చెందాడు. వివరాలివీ.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామానికి చెందిన దోలపద్ర దాల్బిని(48) రామ్‌కో సిమెంట్ పరిశ్రమలోని ఓ కాంట్రాక్టు కంపెనీ కింద కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం విధుల్లో ఉండగా కిందపడి తలకు బలమైన గాయాలు కావడంతో అతడి గదికి తీసుకెళ్లి తోటి కార్మికులు సపర్యలు చేసినట్లు పలువురు కార్మికులు చెబుతున్నారు. అనంతరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంతో మృతి చెందినట్లు వారు పేర్కొంటున్నారు. అయితే దాల్బిని తన గదిలోనే కిందపడి మృతి చెందినట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. సీఐ రమేష్‌బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పోలీసులు తోటి కార్మికులను అదుపులోకి తీసుకొని వాచారణ చేపడుతున్నారు. మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యుత్ స్తంభం పడి వ్యక్తి..

గడివేముల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభం పడి కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని సోమాపురం గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. జార్ఖండ్ రాష్ట్రం ఛాత్రజిల్లాలోని బిల్‌గడ గ్రామానికి చెందిన విజయ్ (30) సోమవారం గ్రామం వద్ద 11 కేవీ విస్తరణ పనులు చేసేందుకు వచ్చాడు. స్తంభాన్ని పాతి సపోర్టుగా మరో స్తంభాన్ని పాతుతుండగా స్తంభం అతడి మీద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు. మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

అవుకు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన నొస్సం రాజేష్ (20) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో శనివారం మృతి చెందాడు. వివరాలు రాజేష్ సోలార్ ప్లాంట్‌లో కూలీ పని కోసం నడుచుకుంటూ గ్రామ సమీపంలోని పెద్దమ్మ కనుమ వద్దకు చేరుకున్నాడు. కొండమనాయునిపల్లె నుంచి వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన నడుచుకుంటూ వస్తున్న రాజేష్‌పైకి దూసుకెళ్లింది. స్పృహ తప్పి పడిపోయిన రాజేష్‌ను స్థానికులు అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజేష్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకం కింద అటెండ రుగా ఉద్యోగ నియామక పత్రాలు శనివారం జడ్పీ చైర్మన్ అందజేశారు. జిల్లా పరిషత్ పరిధిలో చనిపోయిన ఉద్యోగురు కుటుంబాల్లో ఒకరికి నాలుగో తరగతి ఉద్యోగులుగా నియామకపత్రాలను జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ చాంబరులో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అందజేశారు. డి.నీరజాబాయిని (జడ్పీహెచ్ఎస్ నొస్సం, సంజామల మండలం), పి.శేఖర్ (ఎంపీపీ, ఓర్వకల్లు), ఎస్.రమాదేవి (పీఐఆర్ (పీఐయూ)) నంద్యాల డివిజన్, ఎస్.విజయకుమారి స్వీపర్ (జడ్పీహెచ్ఎస్, గార్గేయాపురం)లలో కేటాయిస్తూ జడ్పీ సీఈవో నాసరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

రిజర్వాయర్లను నింపడంలో విఫలం

- పోతిరెడ్డిపాడు నీటిని ఎందుకు వినియోగించుకోవడం లేదు?
- యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలి
- జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- ముగిసిన జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, పక్కనే ఎమ్మెల్సీ మధుసూదన్

కర్నూలు, న్యూసిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వస్తున్న వరద నీటితో రిజర్వాయర్లు, చెరువులను నింపడంలో ఇరిగేషన్ అధికారులు విఫలమయ్యారని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో ఏడు స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. చైర్మన్ అధ్యక్షత వహించగా సీఈవో జి.నాసరరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ జలవనరుల శాఖ అధికారులు చొరవ తీసుకుని అన్ని రిజర్వాయర్లను నింపుకు నేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీశైలం, సాగర్, కృష్ణా బ్యారేజీల్లో నీటిమట్టం పూర్తిస్థాయిగా ఉన్నప్పుడు రిజర్వాయర్లు, చెరువులను ఎందుకు పూర్తిస్థాయిలో నింపుకోలేదని అధికారులను ప్రశ్నించారు. అయిన కూడా జిల్లాలోని చెరువులను నింపలేకపోవడం దారుణమన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి వచ్చే నీటిని ఎందుకు సద్వినియోగం చేసుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. కేసీ కెనాల్ కింద పంటలకు నీరిందించడంలో కూడా అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఉమ్మడి జిల్లాలో రిజర్వాయర్లు తక్కువగా ఉన్నాయని, ఉన్న వాటిని కూడ నింపుకోలేకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుంద న్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్లో నీరు అందించాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా ఉందని ఇటీవల వివిధ పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు ఎందుకు పట్టించు కోవడం లేదని ప్రశ్నించారు. గత సర్వసభ్య సమావేశంలోనే సభ్యులు ఎరువుల కొరతపై ప్రస్తావించినా కూడా ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బారెడ్డి, జడ్పీటీసీలు, సుంకన్న, రంగనాథ గౌడు, సుంకన్న, పోచా జగదీశ్వరరెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పించాలి

పశ్చిమ ప్రాంతంలో పండ్లతోటల పెంపకంపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. అవగాహనకు ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించాలి. గతంలో అనంతపురం జిల్లా పూర్తిగా నీరు లేకుండా ఉండేది. అయితే ప్రస్తుతం అక్కడ పండ్లతోటల పెంపకం పూర్తిగా అభివృద్ధి ఎలా సాధ్యమైందో అధికారులు చూసుకోవాలి. జిల్లాలో నీటివనరులు ఉన్న కూడా పండ్లతోటల పెంపకంపై ఇంకా పూర్తిస్థాయిలో అవగాహనకు రాలేకపోతున్నారు.

- మధుసూదన్, ఎమ్మెల్సీ

ప్రశ్నించేవారే కరువు.. జిల్లాలోని వివిధ మండలాల్లో నెలకొన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన జడ్పీటీసీలు కరువయ్యారు. ఏడు స్థాయీ సంఘ సమావేశాలు జరగ్గా అందులో కోరం లేకుండానే సమావేశాలను మమ అనిపించారు. ప్రతి సమావే శానికి చైర్మన్, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక్క ఎమ్మెల్సీ, ఆరు మంది జడ్పీటీసీలు హాజరుకావాలి. అయితే శనివారం జరిగిన సమావేశాల్లో పూర్తిస్థాయి జడ్పీటీసీలు హాజరు కాలేదు. దీంతో వచ్చినవారు కూడా ఏదో వచ్చామా.. ఏదో అడిగామా అన్నట్లుగా వచ్చి వెళ్లారు.

జడ్పీటీసీలు ఏమన్నారంటే..

- కూటమి ప్రభుత్వం 50ఏళ్లకు ఇస్తామని చెప్పిన పింఛన్ ఎప్పుడు ఇస్తారని, వర్షాకాలంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, మండలంలో గోకులం షెడ్లు మంజూరు చేసి ఎక్కడ కనబడటం లేదని వెల్దుర్తి జడ్పీటీసీ సుంకన్న అన్నారు.
- జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో బుక్‌కీపర్ శిరీషను పూర్తిగా ఇబ్బందులు పెడుతున్నారని, ఉద్యోగం నుంచి తొలగిస్తే ఆమె ఆత్మహత్య చేసుకుంటుందని జడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి అన్నారు.
- గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టి గృహనిర్మాణాలను ప్రభుత్వం కంటిన్యూ చేయాలని, పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, మండలానికి ఎరువులు వస్తున్నాయి..అయితే అవి రైతులకు అందకుండ ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని కొత్తపల్లి జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి అన్నారు.
- బ్రాహ్మణకొట్కూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు దగ్గరగా ఉన్న వైన్‌షాపును తొలగించాలని ప్రతి సమావేశంలో చెబుతున్న పట్టించుకోవడం లేదని నందికొట్కూరు జడ్పీటీసీ అన్నారు.



మాట్లాడుతున్న తైక్వాండో సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్

తైక్వాండో క్రీడాభివృద్ధికి కృషి

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో తైక్వాండో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షుడు నిమ్మకాయల సుధాకర్ అన్నారు. పట్టణంలోని బీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో శనివారం సబ్ జూనియర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగే తైక్వాండో చాంపియన్‌షిప్‌లో జిల్లాకు పతకాలు తీసుకువాలని కోరారు. జిల్లాలోని నలుమూలలనుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా బాల, బాలికల జట్లను ఎంపిక చేశామని చెప్పారు. ఎంపికైన జిల్లా జట్లు ఈ నెల 9, 10తేదీల్లో మంగళగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి దండె నాగరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వనాథ్, భాస్కర్‌రెడ్డి, షేక్షావలి, రత్నకుమార్, మహబూబ్‌బాషా, జూడో శిక్షకులు శాంతరాజు, సయ్యద్‌బాషా పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థినులకు అస్వస్థత



బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

బేతంచెర్ల, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారు బనగానపల్లె రహదారిలో ఉన్న కేజీబీవీలో ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కేజీబీవీలో నాలుగు రోజుల క్రితమే ఒక విద్యార్థిని మృతి చెందిన ఘటన మరువకముందే మళ్లీ శనివారం సాయంత్రం అదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని విజయలక్ష్మి, 7వ తరగతి విద్యార్థిని నాగభవానీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని బేతంచెర్ల ప్రభుత్వాసుపత్రిలో సీపీఐ, విద్యార్థి సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులను కర్నూలుకు తరలించినట్లు తెలిపారు. ఎంఈవో సోమశేఖర్‌ను వివరణ కోరగా.. ఈవిషయంపై వివరాలు తెలుసుకుంటానన్నారు.

సన్నబియ్యం అని రేషన్ బియ్యం ఇచ్చాడు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు



బాధితులకు ఇచ్చిన బియ్యం

నంద్యాల టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆటోలో ఓ వ్యక్తి సన్నబియ్యం (కర్నూలు సోనా రకం) అని చెప్పి బియ్యం చూపించి రేషన్ బియ్యాన్ని అంటగట్టి ప్రజలను మోసం చేశాడు. ఈ ఘటన పట్టణంలో దేవనగర్‌లో చోటుచేసుకున్నట్లు బాధితుడు వసంతకుమార్ తెలిపారు. వివరాలు.. దేవనగర్, గోపాల్ నగర్, సలీంనగర్ ప్రాంతాల్లో ఓ వ్యక్తి ఆటోలో బియ్యాన్ని తీసుకువచ్చాడు. ప్రజలు సోనా బియ్యం అని సుమారు 30 ప్యాకెట్ల వరకు కొన్నారు. తీరా అవి తెరిచి చూస్తే ఆ ప్యాకెట్లలో ముగ్గిపోయిన రేషన్ బియ్యం ఉన్నాయి. ఫోన్‌పేలో ఆ వ్యాపారి పేరు శివ అని వచ్చింది. ఫోన్ చేస్తే రింగ్ అవతుందని బాధితులు తెలిపారు. కొన్న సమయంలో వివరాలు అడగగా అవుకు అని చెప్పారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు ఏమి చేయాలో తెలియక అందరు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు.

రైతు సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహ యాదవ్

కల్లూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 76.07లక్షల మంది రైతులుంటే కూటమి ప్రభుత్వం 47లక్షల మందికే 'అన్నదాత సుఖీభవ' వర్తింపచేసి 30లక్షల మంది రైతులకు అందకుండా చేశారని నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్ ఆరోపించారు. శనివారం నగరంలో దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ హామీలు అందరికీ కాకుండా కొందరికే అమలుచేస్తున్నారని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ సగం మందికే ఇస్తూ, 'తల్లికి వందనం' కింద దాదాపు 20 లక్షల మంది బిడ్డలకు కోతపెట్టారన్నారు. ఎన్నికల ముందు రైతులకు రూ.20 వేలు ఇస్తామని ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వం కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రూ.14వేలు జోడించి అన్నదాత సుఖీభవ పథకం వర్తింప చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు రైతుల సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జనార్దన్, బాలస్వామి, రమణ, పఠాన్ అభిఖాన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ X వైసీపీ కార్పొరేటర్ల.. మాటల యుద్ధం

- రసాభాసగా నగరపాలక సమావేశం
- వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలు పందికొక్కులా తినేశారు
- కార్పొరేటర్ క్రాంతికుమార్
- వైసీపీ కార్పొరేటర్ల ఆందోళన



సమావేశంలో కార్పొరేటర్ల వాగ్వాదం



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలు పందికొక్కులా తిన్నారంటూ 12వ వార్డు కార్పొరేటర్ క్రాంతికుమార్ ధ్వజమెత్తారు. ఇంతలో వైసీపీ కార్పొరేటర్లు లేచి ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సభామర్యాద కాదని తక్షణమే ఆమాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో టీడీపీ, వైసీపీ కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం మొదలైంది. శనివారం జరిగిన కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం అసెంబ్లీని తలపించింది. క్రాంతికుమార్‌ను వైసీపీ కార్పొరేటర్లు చుట్టుముట్టి పోడియం ముందు బైఠాయించారు. అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. గత సమావేశంలో కుర్చీ ఎత్తిపారేసిన వైసీపీ కార్పొరేటర్ యూనుస్‌బాషను ఎందుకు సస్పెండ్ చేయలేదని క్రాంతికుమార్ ప్రశ్నించారు. మేయర్ సభను పది నిమిషాలు వాయిదా వేశారు. ఈక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు అందరూ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి బయటికి వెళ్లిపోయారు. అనంతరం సమావేశం ప్రారంభం చేయాలంటే 19మంది సభ్యులు ఉంటే చేయాలి అయితే 17 మంది సభ్యులు ఉండటంతో మేయర్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మేయర్ బీవై రామయ్య అధ్యక్షతన సుంకేసుల రోడ్డులోని నూతన కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సమేశం జరిగింది. రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, హాజరు అయ్యారు. సమావేశం ప్రారంభం అయిన మధ్యలో టీడీపీ కార్పొరేటర్ క్రాంతికుమార్ చేసి వాఖ్యలకు వైసీపీ కార్పోరేటర్లు నిలదీయడంతో వాగ్వివాదం మొదలైంది.

ఒకరిపై ఒకరు సెటైర్లు..!

టీడీపీ కార్పొరేటర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కాంట్రాక్టర్‌కే 108 పనులు అప్పజెప్పడంతో పాటు సీ.బిల్లుల రూపంలో డబ్బులు మంజూరు ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై ఇంజనీరింగ్ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ఎమ్మెల్యేల సహకారంతోనే సి.బిల్లులు రూ.కోట్లలో దోచుకున్నారని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే వైసీపీ, టీడీపీ కార్పొరేటర్లు ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకున్నారు. వైసీపీ కార్పొరేటర్లు అందరూ పోడియం ముందు బైఠాయించి నిరసన తెలపడంతో టీడీపీ కార్పొరేటర్ కలగజేసుకుని ఫొటోలకు ఫోజులు ఇచ్చింది చాలు.. ఇక వచ్చి కుర్చీలో కూర్చోండని అన్నారు. ఇంతలో వైసీపీ కార్పొరేటర్లు మేము ఫొటోలకు ఫోజులు ఇవ్వడానికి రాలేదని సమాధానం ఇచ్చారు. ఇంతలో పరమేష్ గత ప్రభుత్వంతో కూడ టీడీపీ కార్పొరేటర్లు సమస్య కోసం పోడియం ముందు వెళితే ఇదే మేయర్ ఇక ఫొటోలకు ఫోజులు ఇచ్చింది చాలు వెళ్లి కూర్చోవాలని సమా..దానం ఇచ్చినట్లు గుర్తు చేశారు. సమావేశంలో కమిషనర్ పి.విశ్వ నాథ్, అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చండీ ప్రసాద్, అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎవరికీ అన్యాయం జరగదు

మెడికల్ కళాశాల వద్ద రోడ్డు వైండింగ్‌లో వెళ్తున్న దుకాణ యజమానులకు అన్యాయం జరగదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వాటిని కూల్చివేసి రోడ్డు వెడల్పు చేస్తాం. నష్టపోయిన యజమానులకు అశోక్‌నగర్ పంప్‌హౌస్ వద్ద నూతనంగా నిర్మిం చిన దుకాణాలను కేటాయించాలని కార్పొరేషన్ నిర్ణయించింది. దీనిని రాజకీయం చేయవద్దు. పైప్‌లైన్ మరమ్మతులతో ఐదు రోజులు మాత్రమే తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగిందని తమ కార్పొరేటర్లు చెప్పారు. 9రోజులు రాలేదని ఎవరూ కూడా చెప్పలేదు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. రతన్‌టాటా విగ్రహాన్ని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఏర్పాటుచేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదు.

- టీజీ భరత్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శాఖ

రికార్డులు సరిగాలేవు..

మెడికల్ కళాశాల దుకాణాలకు సంబంధించి యజమానులు ఇచ్చిన రికార్డులు సరిగా లేవని రెవెన్యూ అధికారులు తేల్చి చెప్పారు. అది పూర్తిగా ప్రభుత్వ పోరంబోకు అని నిర్ధారణ అయింది. యజమానులకు నష్టపరిహారం కింద ఎలాంటి స్థలం ఇచ్చేందుకు ఆస్కారంలేదు. ఏదైనా ఉంటేవారికి మున్సిపల్ దుకాణాలు కేటాయించేందుకు వీలుంటుంది. పైప్‌లైన్ మరమ్మతులకు గురైనప్పుడు అన్నిప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేశాం.

- పి.విశ్వనాథ్, కమిషనర్, నగరపాలక సంస్థ, కర్నూలు

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

మహిళా సంక్షేమానికి కృషి



పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

పగిడ్యాల, ఆగస్టు2 (ఆంధ్ర జ్యోతి): మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజ శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాత, కొత్త ముచ్చు మర్రిలో కొత్త పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఆయన శనివారం పింఛన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా మహిళలకు కొత్త పింఛన్లు మంజూరు చేసి పేద మహిళలకు అండగా నిలిచారన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీరన్న, ఖాసీం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి



ఎంపీడీవోకు వినతి పత్రం అందిస్తున్న సర్పంచులు

పాములపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామ పంచాయతీలకు నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, 15వ ఆర్థికసంఘం నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. శని వారం పాములపాడులో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సరోజిని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో యూరియా కొరత ఉన్నదని ప్రజాప్రతినిధులు వ్యవసాయశాఖ అధికా రిని ప్రశ్నించగా ఇప్పటికే మండలానికి రావాల్సిన స్టాక్ వచ్చిందని, రెండు మూడు రోజుల్లో మరింత యూరియా రానున్నదని ఏవో తెలిపారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపై మురుగునీరు చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని చర్యలు చేపట్టాలని ప్రజాప్రతిని ధులు అధికారులను కోరారు. మండలంలో గొర్రెలు, కోళ్ళు గల రైతులు షెడ్ల నిర్మించుకోవడానికి ఆసక్తిగల రైతులు గోకులం షెడ్లకు దరఖాస్తులు చేసుకోవాలని పశు వైద్యాధికారి భాస్కర్ సూచించారు. తహసీల్దార్ సుభ ద్రమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో బాలాజీనాయక్, ఏసీవో అలి వేలు మంగమ్మ, వెలుగు కార్యాలయం ఏపీఎం ఉమామహేశ్వరి, ప్రజా ప్రతినిధులు వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ మెంబర్ ముర్తుజావలి, సర్పం చులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

నంద్యాల రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి నిధుల ద్వారా చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి కోరారు. శనివా రం నంద్యాల మండలం కానాల, గోస్పాడు మండల ఎంకృష్ణాపురం గ్రా మాల్లో ఎంపీ నిధులతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలిం చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తాగునీటి పైప్‌లైన్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీనాయక్ తదితరులు ఉన్నారు.

వైద్యాధికారికి, సిబ్బందికి మెమోలు జారీ


కొత్తపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి జబీర్‌తో పాటు సిబ్బందికి నంద్యాల జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మెమోలు జారీ చేశారు. జిల్లా వైద్యాధికారి శనివారం మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ శుక్రవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఎర్రమఠం పీహె చ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు. ఆ సమయంలో వైద్యాధికారి జబీర్ నాలుగు రోజుల పాటు సెలవుపై వెళ్లారని, స్థానిక వైద్యాధికారి హకీం ఎమ్మెల్యేకు తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా విచారించగా.. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణమే సెలవుపై వెళ్లిన వైద్యాధికారితో పాటు వైద్యశా లను అపరిశుభ్రంగా ఉంచిన సిబ్బందికి కూడా మెమోలు జారీ చేయా లని జిల్లా వైద్యాధికారిని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైద్యాధికారి జుబేర్‌తో పాటు సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు.

డిప్యుటేషన్ రద్దు చేశాం.. తక్షణమే విధుల్లో చేరాలి

- జిల్లా వైద్యాధికారి, వెంకటరమణ


ఎర్రమఠం పీహెచ్‌సీలో వేతనాలు తీసుకుంటూ గోకవరం పీహెచ్‌సీకి డిప్యుటేషన్‌పై వెళ్లిన ఎంఎన్‌వో, స్టాఫ్ నర్సుతో పాటు ప్రాతకోట పీహెచ్ సీకి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఎంఎన్‌వోల డిప్యుటేషన్లు రద్దు చేసినట్లు జిల్లా వైద్యాధికారి వెంకటరమన తెలిపారు. వీరు తక్షణమే ఎర్రమఠం పీహెచ్ సీలో విధుల్లో చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. లేనిపక్షంలో వేతనాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. అలాగే ఎర్రమఠం పీహెచ్‌సీకి నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పోలీసు ఉద్యోగానికి నిరుపేదలు



రజియా వేణుగోపాల్

మిడుతూరు, ఆగస్టు 2(ఆంధ్ర జ్యోతి): మండలంలోని చౌట్కూరు, గుడిపాడు గ్రామాల్లో నిరుపేదలు ఇద్దరు పోలీస్ ఉద్యోగానికి ఎన్నిక య్యారు. . చౌట్కూరు గ్రామానికి చెందిన పక్కుర్ షాప్ పెద్ద అబ్దుల్లా కుమార్తె రజియా సివిల్ పోలీస్ ఉద్యోగానికి ఎంపికైంది. గుడిపాడు గ్రామానికి చెందిన కూలీ పనులతో జీవ నం సాగిస్తున్న తెలుగు వెంటే శ్వర్లు తన కుమారుడు వేణుగోపాల్ వంట నిర్వాహకుడిగా పనులు చేస్తూ పోలీస్ ఉద్యోగానికి ఎన్నికయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



తల్లిదండ్రులతో అరుణ

గోస్పాడు: మండలం లోని గోస్పాడు గ్రామానికి చెందిన కె.అరుణ పోలీస్ కా నిస్టేబుల్‌గా ఎన్నికయ్యా రు. అరుణ తల్లిదండ్రులు సుబ్బా రావు, తులశమ్మ, అమ్మమ్మ సుబ్బలక్ష్మమ్మ గ్రామంలో చిన్న హోటల్ నడుపుకుం టూ జీవనం సాగిస్తున్నారు.

రోడ్డు వేశారు..

నంద్యాల టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో నూతనంగా రోడు వేశారు. శనివారం ఆంధ్రజ్యోతిలో రోడ్డు బురదమయం అనే శీర్షికతో ప్రచురితమైంది. దీంతో స్పందించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే బురదమయంగా ఉన్న దారిని వెంటనే ఎక్స్ కవేటర్‌తో తొలగించి కంకరను వదిలి రోడ్డును వేశారు. దీంతో స్థానికులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

బాలల హక్కులను ఉల్లంఘిస్తే చర్యలు

నంద్యాల కల్చరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కులను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిర క్షణ కమీషన్ గౌరవ సభ్యులు పద్మావతి అన్నారు. శనివారం శ్రీశైలం మండలంలోని సున్నిపెంటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, గిరిజన సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేశారు. గిరిజన సంక్షేమ హాస్టల్‌లో వంటశాల, భోజనశాల, శుభ్రంగా లేదని, పిల్లలకు కనీస వసతులు లేకపోవడంతో అధికారులపై మండిపడ్డారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరి ష్కరించాలని తహసీల్దార్‌కు ఆదేశించారు.





పాణ్యం, నందికొట్కూరులో రైతులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యేలు గౌరుచరిత, జయసూర్య



ఆత్మకూరులో చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

'అన్నదాత సుఖీభవ'తో ఆనందం

- సుఖీభవ- పీఎం కిసాన్ చెక్కుల అందజేత
- సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన రైతులు

పాణ్యం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): 'అన్నదాత సుఖీభవ'తో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసిందని ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. శనివారం పాణ్యం వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ప్రారంభానికి హాజరయ్యారు. సీఎం చంద్రబాబు చిత్రపటానికి రైతులు ధాన్యాభిషేకం చేశారు. ఆమె మాట్లా డుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరు స్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు మొదటి విడతగా రూ.7వేలు రైతుల ఖాతాలో జమచేస్తున్నట్లు తెలిపారు. గోరుకల్లు రిజర్వాయర్ రిపేరీలకు రూ. 53 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీ ల్దారు నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ అంగజాల గీత, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు, పాణ్యం వ్యవసాయ అధికారులు పవన్‌కుమార్, మధుమతి, విష్ణువర్ధన్‌రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, పాణ్యం, కల్లూరు మండలాల టీడీపీ కన్వీనర్‌లు గనపం జయరామిరెడ్డి, రామాం జనేయులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో జమ కావడంతో..

నందికొట్కూరు: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా నగదో రైతులు ఖాతాల్లో జమ కావడంతో రైతుల కళ్లలో రెట్టింపు ఆనందం కనిపిస్తోందని నందికొట్కూరు గిత్తా జయసూర్య అన్నారు. శని వారం నందికొట్కూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీవన-పియం కిసాన్ 2025-26 మొదటి విడత కార్యక్రమాన్ని వర్చు వల్ కార్యక్రమం ద్వారా వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ 14 వేలు, - పీఎం కిసాన్ కింద 6 వేలు మొత్తం కలిపి రూ.20 వేలు కాగా మొదటి విడత కింద ఒక్కోక్క రైతుకు రూ.7. వేలు అంజేశా మన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, యాదవకార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూరు, పగిడ్యాల, మిడ్తూరు, జూపాడుబంగ్లాల సహ కార సొసైటీ సంఘాల చైర్మన్‌లు మర్తుజావళి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వ రరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుధాకర్, డైరెక్టర్ మాంద్ర సురేం ద్రనాథ్‌రెడ్డి, సభ్యులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, షైనార్టీ కార్పొరేష న్ ఈ.డీ. సెబీహా ఫర్వీన్, ఆర్‌డీవో డి.నాగజ్యోతి, వ్యవసాయశాఖ ఏడీఏ గిరీష్, ఏవో షేక్షావలి, తహసీల్దార్ బి.శ్రీనివాసులు, శివరాముడు, ఎంపీ డీవో సుబ్రహ్మణ్యం శర్మ, పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ కింద మండలంలో 7734 మంది రైతులకు నేడు నేరుగా రూ.5.38కోట్ల నగదును వారి అకౌంట్లలోకి జమ చేయటం జరి గిందని డీఆర్సీ డీడీఏ మద్దిలేటి, ఏడీఏ చెన్నయ్య, ఏవో పవన్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయలంలో సీఎం చంద్రబా బునాయుడు అన్నదాత సుఖీభవ కార్యక్రమ ప్రసంగాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు, నాయకులు వీక్షించారు. కార్యక్ర మంలో మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహెమాన్, తహశీల్దార్ పద్మా వతమ్మ, ఏవో శ్యామలమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు: రాష్ట్రంలో కూటమి పాలనతోనే అన్నదాతల సంక్షేమం సాధ్యమని శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తిరుపమయ్య, టీడీపీ మండల, పట్టణా ధ్యక్షులు రవీంద్రబాబు, వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం రైతులకు రూ.7వేల ఆర్థిక సాయం చెక్కులను రైతులకు అందజేశారు. కార్యక్ర మంలో ఎంపీపీ తిరుపాలమ్మ, టీడీపీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, అబ్దు ల్లాపురం బాషా, కొండలరావు తదితరులు ఉన్నారు.

పాములపాడు: రాష్ట్రంలో అన్నదాత సంక్షేమమే ధ్యేయంగా, అండగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని టీడీపీ నాయకులు, రాష్ట్ర సివిల్ కోర్పోరేషన్ డైరెక్టర్ మహేష్‌నాయుడు అన్నారు. శనివారం మండలం లోని రుద్రవరం గ్రామ శివార్లలోని టోల్‌ప్లాజ సమీపంలోని పొలంలో రైతులతో కలిసి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొని రైతులతో కలసి ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మధుక్రిష్ణ, హఫీజ్, బషీర్, రామక్రిష్ణ పాల్గొన్నారు

మహానంది: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుం దని కెసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరి రామలింగారెడ్డి తెలిపారు. శని వారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో అన్నదాత సుఖీ భవ- పీఎం కిసాన్ మెదటి విడత చెక్కులను అందజశారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, మండల ఉపాధ్యాక్షురాలు కుంచెపు లక్ష్మి నరసమ్మ, టీడీపీ నాయకులు నరాల మౌళీశ్వరరెడ్డి గడ్డం నాగపుల్లయ్య, పాణ్యం ప్రసాద్, మహేశ్వరరెడ్డి.మారెడ్డి జయరాం, క్రాంతి కుమార్ యాదవ్, ఉమాదేవి, రైతులు పాల్గొన్నారు..

గోస్పాడు: అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో మొదటివిడత రూ.7వేల నగదును ప్రభుత్వం జమచేసింది. ఈ కార్యక్రమాన్ని ఎం.కృ ష్ణాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన పీఎం లైవ్‌స్ట్రీమింగ్ ప్రోగ్రాంలో జేసీ విష్ణుచరణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి ఇస్తున్న రూ.20వేల పెట్టుబడి సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని జేసీ కోరారు.

వెలుగోడు: రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నాయకులు అన్నారపు శేషిరెడ్డి, అబ్దుల్‌కలాం, రసూల్ అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రాథమిక సహకార పరపతి సంఘంలో మండలానికి అన్నదాత సుఖీభవ చెక్కును అందిం చారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ హీరానాయక్, ఇన్‌చార్జ్ ఏడిఏ శశికళ, తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, వ్యవసా యశాఖ అధికారి స్వాతి,కెడిసిసి బ్యాంకు మేనేజరు సుధారాణి సీఈవో జంబులయ్య టీడీపీ నాయకులు ఖలీల్,ఎల్లా క్రిష్ణుడు, వీరభద్రుడు, జాకీర్‌హుస్సేన్, శంకరరెడ్డి పాల్గొన్నారు.

కొత్తపలి: రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసిన నేత తమ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు అన్నారు. శనివారం రాత్రి ఆయన మండలంలోని ఎర్రమఠంలో ఆ పార్టీ నాయకులు, రైతులతో కలిసి సీఎం చంద్రబాబుకు చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. కొలనుభారతి చైర్మన్ వెంకట్రాముడు, మాజీ సర్పంచులు రామకృష్ణ, శ్రీనివాసులు, మండల నాయకులు కే.శివారెడ్డి, సుబ్బరా యుడు, వెంకట్రాముడు, కేఎస్ రాజు, చిన్నయ్య అంగడి వెంకటేశ్వర్లు, తిక్కస్వామి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

అఖండ భారత వైభవాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



మాట్లాడుతున్న భారత్ దర్శన్ జిల్లా కోఆర్డినేటర్ నాగార్జునరెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): అఖండ భారత వైభవాన్ని ప్రతిఒ క్కరూ తెలుసుకోవాలని భారత్ దర్శన్ జిల్లా కోఆర్డి నేటర్ నాగార్జునరెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆదిత్య జూని యర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు అఖండ భారత విశిష్ట తను వివరించారు. ఆయన మాట్లాడుతూ.. వేల సంవత్సరాల క్రితం ఎం తో వైభవంగా విరాజిల్లిన అఖండ భారత్ పరాయి దేశాల పాలకుల స్వార్థప్రయోజనాల కోసం పలు దేశాలుగా విభజనకు గురికావడం బాధాకరమని అన్నారు. అయితే ప్రస్తుత భారత్‌ను కూడా విభజించేం దుకు కొన్ని దేశాలు కుట్ర పన్నుతున్నాయని దీనిపై దేశ ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ పద్మావతిబాయి, ఆదిత్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయభాస్కరనాయుడు, స్వామివివేకానంద స్మారక సమితి అధ్యక్షులు వాసుదేవరెడ్డి, ప్రముఖ న్యాయవాది సుదర్శన్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రాణించాలి



ఎంపికైన క్రీడాకారులతో జిల్లా సంఘం నాయకులు

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నంద్యాలలోని ఎస్పీజీ ఉన్నత పాఠశాల యోగా హాల్‌లో శనివారం జిల్లా స్థాయి యో గాసన ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరశురాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది జీవితంలో భాగం కావాలన్నారు. రాష్ట్ర యోగాసన అసోసియేషన్ పరిశీలకుడు ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో యోగా అభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. పోటీల్లో గెలుపొందిన జిల్లా జట్టు ఈ నెల 21నుంచి 25వ తేదీవరకు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో యోగ శిక్షకుడు రమేష్, జిల్లా సంఘం అధ్యక్షుడు అబ్దుల్‌రహిమాన్, కార్యదర్శి శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మి, స్వామి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



నంద్యాల కల్చరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలమ ల్లన్న క్షేత్రంలో శనివారం నిత్య కళారాధనలో భాగంగా శ్రీశైలం లక్ష్మీ బృందం వారి చే సాంప్ర దాయ నృత్య ప్రదర్శన భక్తులను అలరించింది. ఆలయ దక్షిణ మాడవీధి లోని నిత్య కళారాధన వద్ద సాంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధి వినాయకశరణం, వినాయక కౌత్వం, గణపతికౌత్యం, మూషికవాహన, తాండవత్వం, ఓం నమశ్శివాయా, శివతాండవం, కొలువై ఉన్నాడే, తదితర గీతాలకు సర్వజ్ఞ, వరలక్ష్మీ, గీత తదితరులు నృత్యప్రదర్శన చేశారు.

డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు

పాణ్యం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పాణ్యం డిగ్రీ కళాశాల సమ స్యలు పరిష్కరించాలని డిగ్రీ విద్యార్థులు శనివారం ఎమ్మెల్యేకు తమ మొర విన్నవించుకున్నారు మూడేళ్లుగా పేరుకే కళాశాలగా కొనసాగు తున్న డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని విద్యార్థులు తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, కంప్యూటర్ లాబ్‌లు లేవన్నారు. పడిపోతున్న సీలింగ్ పెచ్చులతో భయం భయంగా తరగతులు నిర్వహించుకోవాల్సి వస్తోందన్నారు. కళా శాలకు సరైన గదులు లేక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రెండు గదులలో తరగతులు నిర్వహించుకోవాల్సి వస్తోందని ఎమ్మెల్యేకు వివ రించారు. విద్యార్థులు రాజు, వేణు, విగ్నేష్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు తగ్గించేందుకే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

ఆత్మకూరురూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పైన సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల బాధ తప్పడమే కాకాఉండా మిగిలిన విద్యుత్‌ను ప్రభు త్వంకు అమ్మడం ద్వారా లాభాలను ఆర్జించ వచ్చని ఈడీఏసీ కార్పొరేష న్ ప్రత్యేక అధికారి తులసి దేవి, తహసీల్దార్ రత్నరాధిక పేర్కొన్నారు. శనివారం మండలంలోని కరివేన గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి, తద్వారా ప్రజలకు కలిగే లబ్ధి గురించి ప్రజలకు గ్రామ సభ ఏర్పాటు చేసి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఉమ్మర్, ఐసిఐ సిఐ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య జయంతి



పింగళి వెంకయ్య చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న వక్తలు

నంద్యాల కల్చరల్, ఆగస్టు 2 (ఆంధ్ర జ్యోతి): జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య అని ప్ర ముఖ న్యాయవాది వెదుర్ల రామచం ద్రారావు అన్నా రు. శనివారం నంద్యాల పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయం నందు భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెదుర్ల రామచంద్రారావు హాజరై పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పింగళి వెంకయ్య సేవలను కొనియా డారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ఆత్మకూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పట్టణ పౌర సమాఖ్య ప్రతినిధులు రణధీర్, సుధాకర్, రామ్‌నాయక్,. వీరన్న, నాగేశ్వ రరావు పేర్కొన్నారు.శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో వారు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరే కంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మెల్యే జయసూర్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

నందికొట్కూరు రూరల్, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా ఇబ్బందులు రాకుండా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకే పంపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. శాతనకోట సర్పంచ్ మాట్లాడుతూ యూరియా కొరత తీర్చాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యూరి యాను రైతులకు గ్రామాలవద్దకే పంపించే ఏర్పాట్లు చేశామని, దీనిని అందరూ గమనించాలన్నారు. అధికారులు గ్రామ స్థాయిలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్ర మంలో ఎంపీపీ మురళీక్రిష్ణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

విద్యాశాఖ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు

ఆత్మకూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లోకి యాజమాన్య కమిటీలు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరినీ అనుమతించరా దని పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఆర్.నాయక్, నాగశేషులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో వారు పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులతో విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారాలోకేష్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విద్యార్థి సంఘాల నాయకులతో చర్చలు జరిపేవారని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక ఇలాంటి ఉత్తర్వులు విడుదల చేయడం సరికాద న్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు రాజా, దినేష్, సుజాత, హరివర్ధన్, సాయి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

యాప్‌ల పనిభారాన్ని తగ్గించాలి



మాట్లాడుతున్న నాగరాజు

ఆత్మకూరు, ఆగస్టు 1(ఆంధ్ర జ్యోతి): యాప్‌ల పనిభారాన్ని తగ్గించి పాత పెన్షన్ విధా నాన్ని అమలు చే యాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగ రాజు, పట్టణ కార్య దర్శి రామ్‌నాయక్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రత్నమ్మ తెలిపారు. ఈ సందర్భంగా శని వారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎంపీహెచ్ఏ ఫీమేల్, సెకండ్ ఏఎన్ఎంలను రీడిప్లయి మెంట్ రద్దు చేసి వారు గతంలో పనిచేసిన సబ్‌సెంటర్లకు పంపించాల న్నారు. సచివాలయంలో పనిచేస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంలను మాతృసంస్థ వైద్యఆరోగ్యశాఖలో విలీనం చేయాలన్నారు. పీఆర్సీ కమిటీని నియ మించి ఐఆర్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయ కులు శ్యామల, మహేశ్వరీ, కల్పలత, వసుంధర, లక్ష్మీదేవీ, బేబీ, జ్యోతి, పద్మావతమ్మ తదితరులు ఉన్నారు.

క్షయ వ్యాధిని రూపుమాపేందుకు సహకరించాలి

ఆత్మకూరురూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని,క్షయ వ్యాధిని రూపుమాపేందుకు సహకరించాలని వైద్యాధికారి పవన్‌కుమార్, టీబీ సూపర్ వైజర్ కల్లూరి మస్తానయ్య సూచించారు. శనివారం మండలంలోని ముష్టపల్లి, సిద్ధపల్లి గ్రామాల్లో ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. 15 రోజులు మించి దగ్గు , విపరీతమైన జ్వరం ,ఆకలి మందగించడం, చిన్న పిల్లలు బరువు తగ్గడం ,గళ్లలో రక్తం పడటం ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో పరీక్షించుకో వాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తార న్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అమ్మద్‌బాషా, ఆరోగ్య సిబ్బంది ఇందిరా ప్రభావతి,శ్రీహరి, రఫీక్‌లు పాల్గొన్నారు.

స్మార్టు మీటర్లు మాకొద్దు

నంద్యాల రూరల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఈ స్మార్ట్ మీటర్లు మాకొద్దని, ఈ దోపిడీని మేం భరించలేమని ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ పుల్లా నరసింహులు పేర్కొన్నారు. శనివారం స్థానిక గాంధీచౌక్ నుంచి పట్టణంలో పలు ప్రాంతాల్లో బ్యానర్లతో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కరెంట్ బిల్లులు గతంలో కంటే ఎక్కువగా వస్తున్నయని ఆరోపించారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఈ ప్రభుత్వాలు అదానికి ఊడిగం చేస్తున్నాయని అన్నారు. చాలా చోట్ల భయపెట్టి వీటిని బిగిస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో నాయకులు అబులైశ్, అన్సర్‌బాషా, శివ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ విద్యార్థుల ఎంపిక

పాణ్యం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఆట్యాపాట్యా పోటీ లకు పాణ్యం మోడల్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ధినే షబాబు తెలిపారు. శనివారం పాణ్యంలో జరిగిన జిల్లా స్థాయి ఆట్యా పాట్యా పోటీలలో మోడల్ పాఠశాలకు చెందిన 8, 9 తరగతి విద్యార్థులు అర్జున్‌తేజ్, జహరుద్దీన్, తేజనాయక్, బాలూనాయక్‌లు అద్భుత ప్రద ర్శనతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 8 వతేదీ నుంచి 10 తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా తరఫున విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

వైభవంగా చెన్నకేశవ పల్లకీ ఉత్సవం


స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు

చాగలమర్రి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లాల క్షేత్రంలో చెన్నకేశవ, సంజీవరాయ ఉత్సవ మూర్తుల పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రావణ శనివారం కావడంతో వేద పండితుల ఆధ్వర్యంలో చెన్నకేశవ, సంజీవరాయ ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో వెంకటరమణ, కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు. అలాగే మూడురాళ్లపల్లె గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తుల పల్లకీ ఉత్సవం నిర్వహించారు. శెట్టివీడు గ్రామంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వంద శాతం రికవరీ కావాలి : పీడీ


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి

బనగానపల్లె, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): స్త్రీ నిధి రుణాలు వంద శాతం రికవరీ అయ్యేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో డోన్ డివిజన్ పరిధిలోని కోవెలకుంట్ల క్లస్టర్, డోన్‌క్లస్టర్లకు సంబంధించి 10 మండలాల ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యాలయాల బిల్డింగ్ కార్యక్రమాలపై మనడబ్బులు, మనలెక్కలు, స్త్రీశక్తి యాప్ పై మొబైల్ బుక్ కీపింగ్ 2.0పై, గ్రామ సంఘాలు, మండల సమైక్య సంఘాలు పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ చేయించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆడిట్ పూర్తి చేయించాలని కోరారు. సమావేశంలో పది మండలాల ఏపీఎంలు, సీసీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కోసం నిరంతర పోరాటం

- సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

డోన్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈ నెల 5న విద్యుత్ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, పట్టణ, మండల కార్యదర్శులు మోటరాముడు, నారాయణతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేతల చిత్రపటాలకు ధాన్యాభిషేకం


ధాన్యాభిషేకంలో పాల్గొన్న టీడీపీ నాయకులు, రైతులు

కొలిమిగుండ్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు శనివారం రైతుల ఖాతాల్లో జమచేయడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద వెంతుర్ల గ్రామంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చిత్రపటాలకు టీడీపీ నాయకులు, రైతులు ధాన్యాభిషేకం నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవో నాగరాజు, యూనిట్ ఇన్‌చార్జి శివరామిరెడ్డి, చెన్నారెడ్డి, ద్వారకానాథ్‌రెడ్డి, నరసింహులు, లక్ష్మీనారాయణ, శంకర్, కొండారెడ్డి పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి కృషి చేస్తా

బనగానపల్లె, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బనగానపల్లె రోటరీ క్లబ్, పేదల అభివృద్ధికి తనవంతు శాయశక్తులా కృషి చేస్తామని వంకదారు వేణుగోపాల్ అన్నారు. శనివారం రాత్రి చెంచుతోటలోని గాదంశెట్టి ఫంక్షన్‌హాల్‌లో బనగానపల్లె రోటరీక్లబ్ అధ్యక్షుడిగా ఆయన పదవీబాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో రోటరీ ఐ ట్రస్ట్ అధ్యక్షుడు గాదంశెట్టి వేణుగోపాల్ , కార్యదర్శి డాక్టర్ రవి కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

డోన్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని డోన్ రూరల్ ఎస్ఐ మమత అన్నారు. శనివారం రాత్రి మండలంలోని మల్లెంపల్లె గ్రామంలో శక్తి టీం, రూరల్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మహిళలు తమ రక్షణ కోసం శక్తి యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. గ్రామంలో స్ర్కీన్ ద్వారా రోడ్డు ప్రమాదాలపై, రోడ్డు నిబంధనలు పాటించకపోతే జరిగే అనర్థాలపై అవగహన కల్పించారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలి

బేతంచెర్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యేసురత్నం అన్నారు. శనివారం బేతంచెర్ల సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిసార్లు కరెంటు బిల్లులు పెంచిందన్నారు. ఎన్నికల ముందు టీడీపీ నాయకులు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ప్రజలే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, వేణుగోపాల్, సంజీవ నాయుడు, మద్దిలేటి, టింగు, ఎస్‌కేభాషా పాల్గొన్నారు.

సౌర విద్యుత్‌తో అధిక లాభాలు

సంజామల, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకుంటే అధిక లాభాలను పొందవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీవో రామసుబ్బయ్య, తహసీల్దార్ అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ పట్టణంపై విద్యుత్‌శాఖ ఏడీ సురేష్ కుమార్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులకు, లైన్‌మెన్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కెనరాబ్యాంకు మేనేజర్ తరున్, కుమార్ విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

పోక్సో కేసు నిందితులకు కౌన్సెలింగ్

కొలిమిగుండ్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన ఇద్దరు పోక్సో కేసు నిందితులకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. శనివారం రాత్రి ఎస్ఐ గోపాల్ మాట్లాడుతూ రౌడీషీట్ నమోదు అయిందని, నేరాల వైపు వెళ్లవద్దన్నారు. పోలీసు నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇది రైతు ప్రభుత్వం

- ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి
- డోన్ నియోజకవర్గంలో 35,011 మంది రైతులకు రూ. 23.86 కోట్లు జమ


రైతులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, అధికారులు

డోన్ టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏడీఏ సునీత, ఏవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోట్ల, కేడీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, ఆర్డీవో కేపీ నరసింహులు రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. డోన్ నియోజకవర్గంలో అర్హులైన 35,011 మంది రైతులకు రూ.23.86 కోట్లు నగదును జమ అయిందన్నారు. ఇందులో కేంద్ర ప్రభు త్వం వాటా రూ.2వేలు, రాష్ట్రం వాటా రూ.5వేలు మొత్తం రూ.7వేల ఒక్కో రైతుకు జమ అయిం దన్నారు. డోన్ మండలానికి సంబంధించి 12,964 మంది రైతులకు రూ.8.79 కోట్లు, ప్యాపిలి మండలానికి 13,190 మంది రైతులకు రూ.9.07 కోట్లు, బేతంచెర్ల మండలానికి 8,857 మంది రైతులకు రూ.5.99 కోట్లు నిధులు రైతుల ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ఇంతియాజ్ బాషా, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, బేతంచెర్ల ఏవో విజయకుమార్ రెడ్డి, ప్యాపిలి ఏవో రాజేష్, నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ప్యాపిలి మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పెద్ద కేశవయ్యగౌడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, టీఈ రాఘవేంద్రగౌడు, చంద్రపల్లె లక్ష్మీనారాయణ యాదవ్, ఆలేబాదు పరమేష్, చిన్న మల్కాపురం సుధాకర్ రెడ్డి, భూమా నాగన్న, ఏఈవో బెన్నిరాజు, హార్టికల్చర్ అధికారి కల్యాణి, భాస్కర్‌నాయుడు, రైతులు పాల్గొన్నారు.

- అలాగే కోట్లవారిపల్లెలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార సంఘం అధికారి ఎన్.రామాంజనేయులు, చైర్మన్ ఎల్లగౌడు, బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ, సీఈవో వెంకటసుబ్బయ్యలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


కోట్లవారిపల్లెలో రైతులకు చెక్కును పంపిణీ చేస్తున్న చైర్మన్ ఎల్లగౌడు, అధికారులు

అన్నదాతలకు వరం

- యాగంటిపల్లె కేవీకే చీఫ్ ధనలక్ష్మి

బనగానపల్లె, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ, పీఎం, కిసాన్ పథకాలు అన్నదాతలకు వరమని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ ధనలక్ష్మి, బనగానపల్లె నియోజకవర్గం స్పెషల్ అధికారి రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని యాగంటిపల్లె కృషి విజ్ఞానకేంద్రంలో బనగానపల్లె వ్యవసాయ శాఖ, యాగంటిపల్లె కృషి విజ్ఞానకేంద్రం సంయుక్తంగా పీఎం కిసాన్ 20వ విడత నగదు బదిలీ , అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు ఈపథకాలను ప్రారంభించిన ప్రత్యక్ష ప్రసారాల్లో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏడీఏ సుధాకర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు రైతుల ఖాతాల్లో జమచేసి వారికి చేదోడువాదోడుగా ఉంటున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు తమ ఖాతాల్లో నగదు జమకాకుంటే వ్యవసాయ సేవా కేంద్రంను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దారు నారాయణరెడ్డి, మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, ఎస్సార్బీసీ ప్రాజెక్టు చైర్మన్ కాట్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, భూషన్న, కేవీకే అడ్మినిస్ట్రేటివ్ అధికారి సురేశ్ కుమార్, ఎంపీడీవో రాధిక, కోరమాండల్ జోనల్ మేనేజరు, సయ్యద్ మహమ్మద్ ఆలీ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


చెక్కును పంపిణీ చేస్తున్న కేవీకే చీఫ్ ధనలక్ష్మి, స్పెషల్ అధికారి రాంభూపాల్‌రెడ్డి

మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి సహకారం

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రాంలింగారెడ్డి
- రూ. 3 కోట్లు మంజూరుపై ధన్యవాద తీర్మానం


మాట్లాడుతున్న చైర్మన్ రాంలింగారెడ్డి

ఆళ్లగడ్డ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరగానే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తక్షణ సహాయంగా రూ. 25 లక్షలతో పాటు రూ. 3 కోట్లు మంజూరు చేశారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రాంలింగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కిశోర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని పలు అంశాలను కౌన్సిలర్ల సమక్షంలో చర్చించారు. మున్సిపాలిటీలో చేయాల్సిన పనుల గురించి కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం చైర్మన్ రాంలింగారెడ్డి మాట్లాడుతూ మంజూరు అయిన నిధులను రోడ్లు, వీధిదీపాలు, పార్కులు తదితర అభివృద్ధి పనులకు ఉపయోగిస్తారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలుపుతూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కలశ ప్రతిష్ఠోత్సవం


రుద్ర హోమంలో పాల్గొన్న దంపతులు

ఉయ్యాలవాడ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇంజేడు గ్రామంలో జరుగుతన్న వెంకటేశ్వరస్వామి రాజగోపుల కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం స్వామి వారి గోపుర కలశాలకు గ్రామోత్సవం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు అనంతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు హోమం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డెంగీతో జాగ్రత్త

చాగలమర్రి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): డెంగీతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముత్యాలపాడు వైద్యాధికారి సుల్తానా సూచిం చా రు. డెంగీ వారోత్సవాల్లో భాగంగా డి.వనిపెంట, చెంచుగూడెం గ్రామాల్లో విద్యార్థులు, వైద్య సిబ్బంది కలిసి అవగాహన ర్యాలీ చేశారు. వాతావరణ ప్రభావం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తపడాలని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

11 మెట్రిక్ టన్నుల దాణా పంపిణీ

చాగలమర్రి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాడి రైతులకు పశుదాణా పంపిణీ చేసినట్లు పశుసంవర్ధకశాఖ ఏడీ వరప్రసాద్ తెలిపారు. శనివారం చాగలమర్రి పశువైద్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 11 మెట్రిక్ టన్నుల పశుదాణా మంజూరైందన్నారు. ఈ ఏడాది రెండు విడతలుగా పంపిణీ చేశామన్నారు. పశువుల వ్యాధుల నివారణకు టీకాలు వేస్తున్నామని అన్నారు. ముద్దచర్మ వ్యాధి నివారణకు టీకాలు ముందస్తుగా వేయించామని అన్నారు. పశుగ్రాసం పెంపకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సాయిబాబా, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

చాగలమర్రి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ విజయ్‌కుమార్ డీలర్లకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కార్డుదారులకు రేషన్ సక్రమంగా అందించాలన్నారు. ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 60 ఏళ్లు పైబడిన వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుల్‌సత్తార్, వీఆర్వోలు ఉన్నారు.

ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

ఆళ్లగడ్డ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పోలేటి సత్యనారాయణ, కార్యదర్శిగా బైసాని రవిప్రకాష్‌లను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అమ్మవారిశాలలో జరిగిన కార్యక్రమానికి రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కేశవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే ఇన్‌ర్‌వీల్ క్లబ్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా వై కవిత, కార్యదర్శి బైసాని ఉమామహేశ్వరిను 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎంపిక చేసి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గరవ్నర్ శ్రీరామమూర్తి, చిన్నపురెడ్డి, సత్యనారాయణ, టిఎంసీ వేణుగోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

కోవెలకుంట్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సత్ప్రవర్తనతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని సీఐ హనుమంతనాయక్ సూచించారు. శనివారం సాయంత్రం కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయంలో సంజామల, కోవెలకుంట్ల, రేవనూరు పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీషీటర్లకు సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రౌడీషీటర్లు అలజడులు సృష్టించినా, గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుడికి రూ.32 వేలు సాయం

బేతంచెర్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడికి ఆర్థిక సాయం చేసి మిత్రులు అండగా నిలిచారు. పట్టణానికి చెందిన టీవీ మెకానిక్ రఫీ 2004లో శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాడు. కాలుకు ఆపరేషన్ కావడంతో ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు సేకరించిన రూ. 32వేలను రఫీ ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా రఫీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మిత్రులు మహేష్, సురేంద్ర, హబీబుల్లా, ఎల్లస్వామి, జిలానీ, తిరుపాలు, సుంకన్న, జగన్, సాదిక్, రవి, సురేష్ పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

ఉయ్యాలవాడ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాయలూరు గ్రామానికి చెందిన ఒంటెద్దు పుల్లారెడ్డిపై అదే గ్రామానికి చెందిన కొర్రపాటి సుధకర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ సుదర్శన్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు జూలై 25న పొలం కౌలు విషయంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. దీంతో పుల్లారెడ్డిని సుధాకర్‌రెడ్డి, శశిర్‌రెడ్డిలు కర్రలతో దాడి చేయటంతో తలకు గాయం అయింది. పుల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ తెలిపారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం

డోన్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డకు తల్లి పాలు శ్రేష్టమని ఐసీడీఎస్ సీడీపీవో శంషాద్ బేగం అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లి పాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ అర్బన్ సెక్టార్‌లో సూపర్‌వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో శనివారం తల్లి పాల వారోత్సవాల పై ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆళ్లగడ్డ లోని 5,11,12,13,7,2,14 కేంద్రాల్లో తల్లులతో సమావేశం నిర్వహించారు. తల్లిపాలతో కలిగే ప్రయోజనాల గురించి మహిళలకు వివరించారు. అనంతరం పట్టణంలోని పలు కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడబ్ల్యూలు సుశీల, గుల్జార్, బద్రున్, ఆయాలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అన్నమాచార్య కీర్తనలు

రుద్రవరం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో శనివారం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ దీక్షతులు సుబ్రమణ్యం అన్నమాచార్య కీర్తనలు, అమ్మవారి కీర్తనలు, ప్రవచనాలను చేశారు. ఈ కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం లక్ష్మిగోదాదేవి, వెంకటేశ్వరస్వామి మానస లింగేశ్వరస్వామి అమ్మవార్లను త్రిపుర సుందరీదేవి అమ్మవార్లను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మెమొంటోతో సన్మానించారు.

ప్రతి హామీ నెరవేరుస్తున్నాం

- ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


శిరివెళ్లలో చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

శిరివెళ్ల, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం శిరివెళ్లలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు మెగా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఆమె మాట్లాడుతూ అన్నదాత-సుఖీభవ పథకం మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలోని 42,981 మంది లబ్ధిదారులకు రూ.29.44 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల సలహాదారుడిగా ఉన్న గంగుల ప్రభాకర్‌రెడ్డి రైతులకు సకాలంలో నీళ్లు అందించలేకపోయారని ఆమె విమర్శించారు. నాడు నియోజకవర్గంలోని రైతులతో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లి తుంగభద్ర నుంచి నీటిని విడుదల చేయించామన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా రైతుల పక్షాన పోరాడేందుకు భూమా కుటుంబం ఎళ్లవేళలా ముందుంటుందన్నారు. సమావేశంలో నంద్యాల ఆర్డీవో చల్లా విశ్వనాథ్, ఏడీఏ విజయ శేఖర్, డ్వామా పీడీ సూర్యనారాయణ, ఏవో సుధాకర్, ఈవోపీఆర్డీ శ్రీనివాసశర్మ, టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళి, మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప, సూరా రామ, పీపీ లింగమయ్య, ఫిదా హుసేన్, బాలచంద్రుడు, వెంకటసుబ్బయ్య, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మీలో తల్లిదండ్రులను చూసుకుంటున్నా..

ఆళ్లగడ్డ: మీలో నా తల్లిదండ్రులను చూసుకుంటున్నానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. వితంతువులను నూతనంగా మంజూరైన పింఛన్లను శనివారం మార్కెట్‌యార్డులో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వితంతువులకు భోజనం ఏర్పాటు చేశారు. పలువురు పింఛన్‌దారులు ఎమ్మెల్యేను సత్కరిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, కౌన్సిలర్ హుసెన్‌బాష, సచివాలయం సోషల్ వెల్ఫేర్ సుధాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు లక్ష్మీ రాంలింగారెడ్డి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు 'అన్నదాత సుఖీభవ'

దొర్నిపాడు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లోని అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు అందుతాయని సొసైటీ చైర్మన్ సిద్ధి హర్షవర్ధన్ అన్నారు. శనివారం సొసైటీ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కింద మండలంలో 3,822 మందికి గాను రూ.1.94 కోట్లు, పీఎం కిసాన్‌యోజన పథకం కింద 3,927 మందికి గాను రూ.79 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధులు జమ కానీ రైతులు బ్యాంకులో ఆధార్ లింక్ చేయించుకోవాలని సూచించారు. అలాగే ఉమ్మడి జిల్లాలో 99 సొసైటీలకు గాను 11 సొసైటీలు ఎఫ్‌పీవోగా ఎంపిక అయ్యావని, అందులో దొర్నిపాడు సొసైటీ ఎంపికైందన్నారు. ఈ ఎఫ్‌పీవో ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల డీసీసీ బ్యాంకు సూపర్‌వైజర్ ప్రతాప్‌రెడ్డి, ఇఫ్కో మేనేజర్ మధుబాబు, డెవలప్‌మెంట్ అధికారి కేధాటి నరసింహ, దుర్గాప్రసాద్, సిన్నయ్య, సహకార సిబ్బంది, రైతులు ఉన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

- సహకార సంఘం సొసైటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్

బేతంచెర్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే లక్ష్యమని సహకార సంఘం సొసైటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్ అన్నారు. శనివారం కార్యదర్శి ఓబులేసు అధ్యక్షతన రైతుల సమావేశాన్ని నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అన్నదాతసుఖీభవ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని టీవీలలో రైతులతో కలిసి వీక్షించారు కార్యక్రమం లో సహకార సంఘం సొసైటీ డైరెక్టర్లు రాధాకృష్ణ, హనుమంతరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

డోన్ టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు విడుదల చేయడంతో శనివారం డోన్ బీజేపీ నాయకులు పట్టణంలోని పాతబస్టాండు వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రధాని మోదీ ఇప్పటికీ 20 విడతలలో నిధులు మంజూరు చేశారన్నారు. దేశ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత బీజేపీదే అన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ ఇంప్లిమెంటేషన్ సభ్యులు ఆర్మీ రామయ్య, ఐటీ సెల్ కన్వీనర్ ఆరబోలు వీరేష్, ఓబీసీ మోర్చా నాయకులు నాగార్జున, అవుకు వెంకటేశ్వర్లు, ముదిరాజ్ లక్ష్మీనారాయణ, జీఏ చలపతిరావు, రైతులు పాల్గొన్నారు.

యూరియాను సద్వినియోగం చేసుకోండి

- కేడీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్

డోన్ టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రైతులు యూరియాను సద్వినియోగం చేసుకోవాలని కేడీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. శనివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 534 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, అవసరమైన రైతులు యూరియాను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కేడీసీఎంఎస్ జిల్లా మేనేజర్ రాజేష్, కేడీసీఎంఎస్ డోన్ మేనేజర్ రాఘవేంద్రరెడ్డి, చంద్రపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కోవెలకుంట్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధే ప్రభుత్వ ధేయయమని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రైల్వే స్టేషను వద్ద వివిధ ప్రజా సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ శబరి నంద్యాల - గుంటూరు, గుంటూరు - నంద్యాల వెళ్లే రైలు కోవెలకుంట్లలో నిలిపేందుకు అను మతి ఇప్పించారన్నారు. ఈ ప్రాంత ప్రజలు తిరుపతి -గుంటూరు వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుందన్నారు. అనుమతులు ఇప్పించి నందుకు ఎంపీకి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుందూలో 14 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం

చాగలమర్రి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజోలి ఆనకట్ట వద్ద కుందూలో 14 వేల క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తున్నట్లు కేసీకెనాల్ డీఈ పుల్లయ్య తెలిపారు. శనివారం మండలంలోని రాజోలి ఆనకట్ట వద్ద కుందూ నీటి ప్రవాహాన్ని ఏఈ జమాల్ వలితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డి పాడు నుంచి అదనంగా నీరు విడుదల చేయడంతో ఎస్కేప్ చానల్ ద్వారా కుందూలో నీరుప్రవహించి ఆనకట్టకు చేరుకుందన్నారు. ఆనకట్ట వద్ద గల ఐదు గేట్లను ఎత్తి కడప జిల్లాకు నీరు విడుదల చేశామన్నారు. పరిసర గ్రామాల రైతులు, కూలీలు నది దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.